నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 4 : 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని అశ్వారావుపేట, పేరాయగూడెం 11 కేవీ ఫీడర్‌లో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏడీఈబీ వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. విద్యుత్ లైన్ల కింద చెట్ల కొమ్మలను నరికే కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పర్ణశాలలో...

పర్ణశాల, ఆగస్టు 4: మండల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని కేశవపట్నం ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 8.0 నుంచి 11.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫీడర్ పరిధిలోని బైరాగులపాడు నుంచి చిన్ననల్లబెల్లి గ్రామాల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేటి నుంచి 'స్వచ్ఛదనం-పచ్చదనం'

సారపాక, ఆగస్టు 4: మండలవ్యాప్తంగా ఐదు రోజులపాటు 'స్వచ్ఛదనం–పచ్చదనం' నిర్వహించనున్నట్లు ఎంపీవో సునీల్‌శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. దీనిని అందరూ విజయవంతం చేయాలని కోరారు.

ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక

సారపాక, ఆగస్టు 4: స్థానిక ఆటో యూనియన్ నూతన కమిటీని ఆదివారం సారపాకలో జరిగిన సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్షుడిగా టిప్పు సుల్తాన్, ఉపాధ్యక్షుడిగా చెలికాని రామకృష్ణ, కార్యదర్శిగా తుమ్మల కిరణ్, సహాయ కార్యదర్శిగా షేక్ యాకూబ్‌పాషా, కోశాధికారిగా షేక్ మీరా, సహాయ కోశాధికారిగా బింగి రాజు, గౌరవాధ్యక్షులుగా ఎస్ఆర్.రెడ్డి, ఎస్డి.అస్లాం సత్యం, యూత్ ప్రెసిడెంట్‌గా కాసుల నాగేంద్ర, సహాయ యూత్ ప్రెసిడెంట్‌గా తుమ్మల నాగేంద్ర ఎన్నికయ్యారు.

చెక్కుల పంపిణీ

సారపాక/మణుగూరు టౌన్, ఆగస్టు 4: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం బూర్గంపహాడ్ రైతు వేదికలో,సారపాక ప్రజాభవన్‌లో పంపిణీ చేశారు. సారపాక తహసీల్దార్ ముజాహిద్, ఎంపీవో సునీల్‌శర్మ, ఐకేపీ ఏపీఎం నాగార్జున, ఆర్ఐలు నర్సింహారావు, ముత్తయ్య, సారపాక తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో తెళ్లూరి శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఐకేపీ ఏపీఎం అబ్దుల్లా పాల్గొన్నారు.

తోగ్గూడెంలో విద్యుత్‌శాఖ 'పాలంబాట'

పాల్వంచ రూరల్, ఆగస్టు 4 : విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పాల్వంచ మండలంలోని తోగ్గూడెంలో ఆదివారం పాలంబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు ఉన్న రైతుల పొలాల వద్దకు వెళ్లి మరమ్మతులు, ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలను సరిచేశారు. మోటర్లకు కెపాసిటర్లు పెట్టుకోవటం వల్ల ప్రయోజనాలు, విద్యుత్ వాడకంలో పొదుపు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఈ నందయ్య, ఏడీఈ లక్ష్మణ్, ఏఈ రవీందర్ పాల్గొన్నారు.

పేద మహిళకు ఆర్థిక సాయం

పాల్వంచ రూరల్, ఆగస్టు 4 : భర్తను కోల్పోవడంతోపాటు రోడ్డుప్రమాదంలో గాయపడి కుటుంబపోషణ భారంగా మారిన ఓ మహిళకు పాల్వంచ మండలం దంతెలబోరకు చెందిన గద్దల ఫౌండేషన్ వారు ఆదివారం ఆర్థికసాయం అందించారు. చర్లకు చెందిన లక్ష్మికి కుటుంబ పోషణ భారంగా ఉండడంతో విషయం తెలుసుకున్న ఫౌండేషన్ సభ్యులు రూ.12 వేలు అందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ పోలీస్ గద్దల వెంకటేశ్వర్లు, ఫౌండేషన్ సభ్యులు ఆనకర్‌రావు, నరసింహారావు, ప్రవీణ్, మాజీ సర్పంచ్ రమేశ్ పాల్గొన్నా

రేపు 'గిరిజన దర్బార్'

బూర్గంపహాడ్, ఆగస్టు 4: భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ కార్యక్రమం ఉంటుందని పీవో బి.రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

ABDULKALAM INSTITUTE OF TECHNOLOGICAL SCIENCES
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH, Hyderabad, an ISO 9001: 2008 Certified Institution)
Vepalagadda (V), Sujatha Nagar (M), Bhadradri Kothagudem (Dist),TS.PIN-507120
Ph. No's: 9133397892,8639164084,9704545494.
Website: www.akits.ac.in , Email: akits.org@gmail.com
SPOT ADMISSION
DIPLOMA (2024-25)
(05.08.2024 - 10.30 AM)
CSE,EEE,CIVIL,MECH,MING
The seats will be filled as per the guidelines issued by the Convener, TGPOLYCET-2024, (Admissions). An additional processing fee Rs. 1200/- and Rs. 2,000/- shall be collected from the TGPOLYCET-2024 qualified and Non-Qualified candidates respectively after the spot Admission made.
Date: 04.08.2024 Sd/- Secretary & Correspondent

మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All
PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, ప్రొఫెనోఫాస్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిపల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గుంతల మయం.. ప్రమాదాలకు నిలయం

లారీ అడ్డంగా ఉండిపోవడంతో ఇబ్బంది పడుతున్న ఇతర వాహనదారులు

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 4 : జాతీయ రహదారి గుంతలమయం కావడంతో నిత్యం ఈ రహదారిలో ప్రయాణించే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అశ్వారావుపేటలో రహదారి అంతా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి నెలలు అవుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోక పోవడంతో ఈ రహదారిలో ప్రయాణమంటేనే ప్రయాణికులు జంకుతున్నారు. భారీ లోడుతో వెళ్లే వాహనాలు స్థానిక రింగ్ రోడ్డు సమీపంలోకి రాగానే గుంతల్లో కూరుకుపోయి మరమ్మతులకు గురవుతుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. నడిరోడ్డుపై వాహనం నిలిచిపోతే అటుగా వెళ్లే ఇతర వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆర్‌అండ్‌బీ అధికారులు మరమ్మతులు చేపట్టకపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో మండల పర్యటనకు మంత్రుల రావడంతో నామమాత్రంగా గుంతలను పూడ్చి మమా అనిపించారు. కానీ ఇటీవల కురిసిన వర్షాలకు మరమ్మతులు చేపట్టిన గుంతలు వాహనాల దాటికి నాలుగు రోజుల్లోనే యాథాస్థితికి చేరుకున్నాయి. దీంతో భారీ వాహనాలు తిరిగే సమయంలో రింగ్ రోడ్డు సెంటర్ దుమ్ము దూళితో నిండి ఉంటున్నది. ఇప్పటికైనా జాతీయ రహదారిపై ఏర్పడిన భారీ గుంతలను పూడ్చేందుకు శాస్వత మరమ్మతులు చేపట్టాలని వాహనదారులతో పాటు స్థానికులు కోరుతున్నారు.

బైపాస్ రోడ్డును వెంటనే బాగుచేయాలి

సింగరేణి సీఎండీకి ఎమ్మెల్యే కూనంనేని వినతి

'నమస్తే' కథనానికి స్పందన


సీఎండీకి ఎమ్మెల్యే కూనంనేని అందజేసిన వినతిపత్రం

కొత్తగూడెం క్లైం/కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 4 : రహదారి నరకప్రాయంగా మారడంపై 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పందించారు. గత నెల 29వ తేదీన ప్రచురితమైన 'ఆ రహదారిలో ప్రయాణం నరకంతో సమానం' అనే కథనంపై ఎమ్మెల్యే కూనంనేని సమీక్ష జరిపారు. అనంతరం కొత్తగూడెం–ఇల్లెందు బైపాస్ రోడ్డుకి మరమ్మతులు చేయాలంటూ సింగరేణి సీఎండీ బలరాం నాయక్‌కి వినతిపత్రం అందించారు. బొగ్గు రవాణా చేస్తున్న టిప్పర్ లారీలతో అధ్వానంగా మారిన పోస్టాఫీస్ సెంటర్ – కొత్తగూడెం – ఇల్లెందు బైపాస్ రోడ్డుని సింగరేణి తక్షణమే పునర్నిర్మించాలని, అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టాలని సంస్థ సీఎండీని కోరారు. నిత్యం వందలాది బొగ్గు టిప్పర్లు రాకపోకలు సాగిస్తుండడంతో రోడ్డు ధ్వంసమై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ప్రధానంగా కోర్టు నుంచి హేమచంద్రాపురం క్రాస్ రోడ్డు వరకు పెద్దసంఖ్యలో గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నదని తెలిపారు. సీఎండీ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే నిధులు మంజూరు చేస్తారని ఆదివారం ఒక ప్రకటనలో ఎమ్మెల్యే పేర్కొన్నారు.

మాతా శిశుకేంద్రంలో సౌకర్యాలు కరువు

మాతా శిశువు ఆరోగ్యకేంద్రంలో నేలపై పడుకోపెట్టిన చిన్నారి

రామవరం, ఆగస్టు 4 : రామవరం మాతా శిశు ఆరోగ్యకేంద్రం సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతున్నది. ప్రస్తుతం విషజ్వరాలు విజృంభిస్తుండడంతో ఆసుపత్రికి వచ్చేవారి సంఖ్య పెరుగుతున్నది. దీనికి తగ్గట్టుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. దీంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. బెడ్లు సరిపోక ఒకే బెడ్‌లో ఇద్దరిని ఉంచుతున్నారు. కొన్ని బెడ్లపై పరుపులు లేకుండా ఉన్నాయి. మరి కొందరు చిన్నారులను నేలపైనే పడుకోబెడుతున్నారు. దీనికితోడు రాత్రి సమయాల్లో విద్యుత్తు అంతరాయంతో చిన్నారులు అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై ఆర్ఎంవీరబాబును 'నమస్తే' వివరణ కోరగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

సారూ..! రహదారి గండి పూడ్చరూ...!

రహదారి గండిని చూపిస్తున్న కొండరెడ్ల యువకులు

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 4 : మండలంలోని కావడిగుండ్ల పంచాయతీలోని గోగులపూడి గిరిజన గ్రామం నుంచి గుబ్బలమంగమ్మ ఆలయానికి వెళ్లే రహదారికి పడిన గండిని పూడ్చాలని గిరిజనులు రోడ్లుభవనాశాఖ, ఐటీడీఏ అధికారులను వేడుకుంటున్నారు. ఈ రహదారిలో వేలాది మంది భక్తులు గుబ్బలమంగమ్మ ఆలయానికి వెళ్లి దర్శనం చేసుకుని వస్తుంటారన్నారు. ఏపీ అధికారులు ఆ గ్రామాల వైపు రహదారికి పండిన గండ్లు పూడ్చటం వల్ల ఇప్పుడు ఆంధ్రా గ్రామాల వైపు నుంచి వెళ్తున్నారు. ఐటీడీఏ అధికారులు, రోడ్లుభవనాల శాఖ అధికారులు స్పందించి రహదారికి పడిన గండిపూడ్చితే తమ కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని, భక్తులు దర్శనానికి తక్కువ సమయంలో చేరుకుంటారని గోగులపూడి కొండరెడ్లు వేడుకుంటున్నారు.

జ్వర పీడితులకు ఎమ్మెల్యే పరామర్శ

బూర్గంపహాడ్, ఆగస్టు 4: భద్రాచలంలోని ప్రయివేటు ఆసుపత్రిలో జ్వరాలతో చికిత్స పొందుతున్న వారిని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదివారం పరామర్శించారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు ఆషాఢ బోనం..

బోనాలతో బయలుదేరిన గిరిజనులు

చంద్రుగొండ, ఆగస్టు 4 : మండలంలోని తిప్పనపల్లిలో ఆషాఢమాసం సందర్భంగా ఆదివారం బోనాలతో మొక్కులు చెల్లించారు. గ్రామం నుంచి గిరిజన మహిళలు(భక్తులు) ఆషాఢమాస బోనాలతో సంప్రదాయ నృత్యాలతో, మేళతాళాలతో బయలుదేరి గ్రామం శివారులోని ముత్యాలమ్మ ఆలయం వరకు ప్రదర్శనగా వెళ్లి ప్రత్యేక పూజాలు చేశారు. ప్రతీ ఏడాది ఆషాఢమాసంలో బోనాలతో ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించడం వల్ల వానకాలంలో వచ్చే అంటువ్యాధులు రాకుండా, పంటలు పండేలా అమ్మవారు ఆశ్వీరదిస్తారని గ్రామస్తుల నమ్మకం. అనంతరం భక్తులు ముత్యాలమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించారు. మాజీ సర్పంచ్ దరావత్ పార్వతి బోనాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఖబరస్తాన్ స్థలాలను అప్పగించాలి

మాట్లాడుతున్న షేక్ అబ్దుల్ కరీం

చుంచుపల్లి, ఆగస్టు 4 : పాల్వంచ పట్టణంలో, చుంచుపల్లి మండలంలో ముస్లింల ఖబరస్తాన్‌కు కేటాయించిన స్థలాలను వెంటనే ముస్లింలకు అప్పగించాలని అహలే సున్నత్వల్ జమాతే కమిటీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ కరీం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సంఘ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అప్పటి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చొరవతో ఈ రెండు ప్రాంతాల్లో కేటాయించిన ఖబరస్తాన్ స్థలాలకు సంబంధించిన ప్రాసీడింగ్ అసెంబ్లీ ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయిందని, పెండింగ్ ఉన్న ఈ ప్రాసీడింగ్స్‌ను వెంటనే పూర్తిచేసి స్థలాలను ముస్లిం సమాజానికి అప్పగించాలని అన్నారు. కార్యక్రమంలో షేక్ యాకుబ్ ఖాద్రీ, ఖమర్, హుస్సేన్ ఖాన్, షమీ ఉద్దీన్, కీమత్ మియా, షేక్ నయీం చిష్తీ, అడ్వకేట్ సాధిక్‌పాషా పాల్గొన్నారు.

కోయగూడెం ఓసీ-3 బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలి

కార్మికులతో కలిసి నినాదం చేస్తున్న రాష్ట్రనాయకులు

టేకులపల్లి, ఆగస్టు 4 : గతంలో కోయగూడెం ఓసీ–3 బ్లాక్‌ను వేలంలో పొందిన అరబిందో కంపెనీ టెండర్ రద్దు చేసి సింగరేణి సంస్థకు కేటాయించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మంద నర్సింహారావు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కోయగూడెం ఉపరితల గనికి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సింగరేణి పరిరక్షణ యాత్ర చేరుకుంది. ఈ ఓసి–3 బ్లాక్ ప్రాంతాని వారు పరిశీలించారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఫిట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న, కుంజ రమేశ్, బానోత్ చందర్, బాలక్రిష్ణ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

'తోడుంటాం.. నీకు నేస్తం'

ఆసుపత్రిలో ఉన్న విఘ్నేశ్వరికి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్ కడుతున్న స్నేహితులు

రామవరం, ఆగస్టు 4 : ఊహ తెలిసినప్పటి నుంచి ఊపిరిపోయే అంతవరకు బంధాలతో సంబంధం లేకుండా ఏర్పడే బంధమే స్నేహబంధం. వయస్సుతో సంబంధం ఉండదు.. లింగ బేధముండదు దానికి.. సంతోషంలోనే కాదు బాధలో కూడా మేము తోడున్నామంటూ ఫ్రెండ్‌షిప్ బ్యాండ్ కట్టి స్నేహమాధుర్యాన్ని చాటారు ఇద్దరు చిన్నారులు. వివరాల్లోకెళ్తే.. సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధి రుద్రంపూర్ పంచాయతీలో నివాసం ఉంటున్న విఘ్నేశ్వరి ఓ ప్రైవేటు పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నది. అనారోగ్యంతో గత కొన్నిరోజులుగా రామవరం మాతా శిశువు ఆరోగ్యకేంద్రంలో చికిత్స పొందుతున్నది. ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా అలీనా ఫర్జుదా, ప్రణవి ఆసుపత్రికి వెళ్లి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్ కట్టి కొంత నగదు ఇచ్చి ధైర్యం చెప్పారు. చిన్నారులను ఆసుపత్రిలో పలువురు అభినందించారు.

ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే

చేతికి బ్యాండ్ కడుతున్న చిన్నారి

చుంచుపల్లి, ఆగస్టు 4 : స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం చిన్నపెద్ద తేడా లేకుండా ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ అప్యాయంగా పలకరించుకున్నారు. కేకులను కట్ చేస్తూ, చేతులకు రిస్ట్‌బ్యాండ్‌లను కడుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ సుజాత

అశ్వాపురం, ఆగస్టు 4: మండలంలోని తురుముల గూడెం పంచాయతీ తురుములతండా, కొమ్ముగూడెంలో గ్రావెల్ రోడ్లు, మిట్టగూడెం పంచాయతీలో మజీద్ ప్రహరీ, కల్యాణపురం పంచాయతీలో సీసీ రోడ్డు, మల్లెలమడుగులో కల్వర్ట్, చింతిర్యాలలో బోరు నిర్మాణ పనులకు ఎంపీపీ ముత్తినేని సుజాత ఆదివారం శంకుస్థాపన చేశారు. వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి.షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ మాసంలో బస్సుల పెంపు

మాట్లాడుతున్న ఆర్టీసీ డీఆర్ఎం పవిత్ర

బూర్గంపహాడ్, ఆగస్టు 4: శ్రావణ మాసంలో ఆర్టీసీ బస్ ప్రయాణికుల రద్దీ తీవ్రతకు అనుగుణంగా సర్వీసులను పెంచాలని భద్రాచలం డిపో మేనేజర్‌ను ఖమ్మం డిప్యూటీ రీజనల్ మేనేజర్(ఆపరేషన్స్) పవిత్ర ఆదేశించారు. ఆమె ఆదివారం భద్రాచలం డిపోలో సూపర్‌వైజర్ల సమావేశంలో మాట్లాడారు. శ్రావణ మాసంలో పెళ్లి ముహూర్తాలు ఎక్కువగా ఉంటాయన్నారు. పెళ్లి బస్సులకు ఎటువంటి డిపాజిట్ తీసుకోవద్దని, ప్రయాణించే దూరానికి మాత్రమే చార్జీ తీసుకోవాలని చెప్పారు. పెళ్లి బస్సులు ఎక్కువ బుక్ అయ్యేలా ప్రచారం చేయాలన్నారు. జూలైలో గోదావరి వరదల కారణంగా ఆర్టీసీకి ఆదాయం తగ్గిందన్నారు. శ్రావణ మాసంలో ఆదాయం పెంచేందుకు కృషిచేయాలన్నారు. అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, మెకానికల్ ఫోర్‌మెన్ చక్రవర్తి పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు స్వర్ణ పుష్పార్చన

బూర్గంపహాడ్, ఆగస్టు 4: భద్రాద్రి సీతారామచంద్రస్వామి దేవస్థానం అంతరాలయంలో ఆదివారం మూలవరులకు అర్చకులు 108 పుష్పాలతో అర్చన చేశారు. నిత్య కల్యాణ మూర్తులకు ప్రాకార మండపంలో కల్యాణం నిర్వహించారు. కల్యాణ దాతలకు ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు. పుష్యమి నక్షత్రం సందర్భంగా స్వామి వారికిపట్టాభిషేకం చేశారు.

కొత్తగూడెంలో అన్నదానం

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 4 : అన్నపూర్ణ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య, పౌర్ణమి రోజున కొత్తగూడెం పట్టణంలో అన్నదానం నిర్వహిస్తున్నారు. ఆదివారం బస్టాండ్ సెంటర్ చిల్డ్రన్స్ పార్కు వద్ద సుమారు 300 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో కంభంపాటి రమేశ్, కొదుమూరి శ్రీనివాస్, పల్లపోతు శ్రీనివాస్, సాయిబాబా, ఆనంద్, జీవీ, అనంతం, సాంబశివరావు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ఫ్రెండ్‌షిప్ బ్యాండ్ కట్టుకున్న వ్యాపారులు

పాల్వంచ, ఆగస్టు 4 : పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్పు చేయాలని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేసినందుకు నిరసనగా ఆర్యవైశ్య మహాసభ, వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. పాల్వంచలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి, శాస్త్రి బొమ్మ వద్ద వ్యాపారులు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్ కట్టుకొని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు చలువాది ప్రకాష్, తాటికొండ సురేష్, పెండ్యాల సతీష్, రాము, శ్రీనివాస్, ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

కేటీపీఎస్ యాష్ టెండర్లలో దోబూచులాట

అవకాశం కల్పించాలంటున్న గిరిజనేతరులు

మాట్లాడుతున్న గిరిజనేతర గుత్తేదారులు

పాల్వంచ, ఆగస్టు 4 : కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్(కేటీపీఎస్) యాష్ పాండ్, బాటమ్ యాష్, ఫ్లైయాష్‌ల నుంచి లిఫ్టింగ్ చేసుకునేందుకు ఎస్టీలతోపాటు కర్మాగార కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో టెండర్ ఆర్డర్ ద్వారా తమకు అవకాశం కల్పించాలని గిరిజనేతర గుత్తేదారులు కోరారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హైకోర్టును ఆశ్రయించి రిట్ పిటీషన్ దాఖలు చేస్తామని, తమ వాటా కోసం పోరాడతామన్నారు. కార్యక్రమంలో ఎస్‌కే సలీం, సంపూరి నాగేంద్రబాబు, వైవీ రెడ్డి, కిషోర్, సీతారాములు, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, వెంకట్‌రెడ్డి, వెంకటనారాయణ, విశ్వనాథం పాల్గొన్నారు.

బొగ్గు బ్లాకులను సింగరేణికి అప్పగించాలి

దుమ్ముగూడెం, ఆగస్టు 4: బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని ఆపి, వాటిని సింగరేణికే అప్పగించాలని సీపీఎం నాయకుడు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఆయన ఆదివారం లక్ష్మీనగరంలోని యలమంచి సీతారామయ్య భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సింగరేణి బొగ్గు ప్రజల హక్కు అని అన్నారు. సింగరేణిని విక్రయిస్తే అందులోని కార్మికులు, వారి కుటుంబాలు, చిరు వ్యాపారుల మనుగడ కష్టమవుతుందని అన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

గంజాయి స్వాధీనం

స్వాధీనం చేసుకున్న గంజాయి, నిందితుడితో సీఐ

మణుగూరు టౌన్, ఆగస్టు 4: పట్టణంలోని బాపనకుంటకు చెందిన పెనుగొండ గురవయ్య గతంలో పలుమార్లు గంజాయి కేసుల్లో అరెస్టయి జైలుకు వెళ్లొచ్చాడు. పోలీసులు ఆదివారం ఆయన ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. పెరడులోని గొయ్యిలో దాచిన రెండు కేజీల గంజాయిని స్వాధీనపర్చుకున్నామన్నారు. అనుమానితుల ఇండ్లల్లో, సురక్షా బస్టాండ్‌లో తనిఖీలు నిర్వహించారు. సీఐ సతీష్‌కుమార్, సిబ్బంది వీర, షమీమ్, పుల్లం దాస్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫిట్టర్ల బదిలీలు ఆపాలని వినతి

మణుగూరు టౌన్, ఆగస్టు 4: సింగరేణి మణుగూరు ఏరియాలోని 15 మంది ఫిట్టర్లను సింగరేణి యాజమాన్యం కొత్తగూడెం ఏరియాకు బదిలీ చేయడాన్ని టీబీజీకేఎస్ బ్రాంచి నాయకుడు నాగెల్లి వెంకట్ తప్పుబట్టారు. ఈ బదిలీలను ఆపాలని కోరుతూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఆయన నివాసంలో ఆదివారం వినతిపత్రం ఇచ్చారు. నాయకులు బంగారి పవన్, మునిగెల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ముంపు సమస్య పరిష్కారానికి కృషి

సారపాక, ఆగస్టు 4: బూర్గంపహాడ్ మండలంలో గోదావరి వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ముంపు ప్రాంతాలైన అంబేద్కర్ కాలనీ, కొల్లు వీరబ్రహ్మం కాలనీలను ఆదివారం పరిశీలించి బాధితులను పరామర్శించారు. సమస్య పరిష్కారంపై సీఎం రేవంత్‌రెడ్డితో, మంత్రి పొంగులేటితో మాట్లాడతానని అన్నారు. తహసీల్దార్ ముజాహిద్, ఎంపీవో సునీల్‌శర్మ, ఎస్సై రాజేష్, పంచాయతీ ఈవో సమ్మయ్య, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలను అరికట్టాలి

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 4 : మాదక ద్రవ్యాలను అరికట్టాలని ఎస్సై చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆటో స్ట